ChimataMusic.com

# జోరుమీదున్నావు తుమ్మెదా..

**చిత్రం: శివరంజని (1979)**

**పాడినవారు: P సుశీల**

**గీతరచయిత: ??**

**సంగీతం: రమేష్ నాయుడు**

---

**పల్లవి:**

జోరుమీదున్నావు తుమ్మెదా..
నీ జోరెవరికోసమే తుమ్మెదా..
జోరుమీదున్నావు తుమ్మెదా..
నీ జోరెవరికోసమే తుమ్మెదా!!

ఇల్లిల్లు తిరిగేవు తుమ్మెదా..
నీ ఒళ్ళు జాగరతె తుమ్మెదా!!
ఇల్లిల్లు తిరిగేవు తుమ్మెదా..
నీ ఒళ్ళు జాగరతె తుమ్మెదా.. ఆ ఆ..

జోరుమీదున్నావు తుమ్మెదా..
నీ జోరెవరికోసమే తుమ్మెదా!!

**చరణం 1:**

ముస్తాబు అయ్యావు తుమ్మెదా..
కస్తూరి రాసావు తుమ్మెదా..

మసక ఎన్నెల్లోన తుమ్మెదా..

మల్లెపందిరి కాడ తుమ్మెదా.. ఆ ఆ అ ఆ అ..

మాల కడుతున్నావు తుమ్మెదా..

ఆ మాలెవరికోసమే తుమ్మెదా??

జోరుమీదున్నావు తుమ్మెదా..

నీ జోరెవరికోసమే తుమ్మెదా!!

## <u>చరణం 2:</u>

మెత్తన్ని పరుపూలు తుమ్మెదా..

గుత్తంగ కుట్టావు తుమ్మెదా..

ఒత్తైన పరుపుపై తుమ్మెదా..

అత్తర్లు చల్లావు తుమ్మెదా.. ఆ ఆ అ ఆ అ..

పక్క వేసుంచావు తుమ్మెదా..

ఆ పక్కెవరికోసమే తుమ్మెదా??

జోరుమీదున్నావు తుమ్మెదా..

నీ జోరెవరికోసమే తుమ్మెదా..

ఇల్లిల్లు తిరిగేవు తుమ్మెదా..

నీ ఒళ్ళు జాగరతె తుమ్మెదా..

ఇల్లిల్లు తిరిగేవు తుమ్మెదా..

నీ ఒళ్ళు జాగరతె తుమ్మెదా.. ఆ ఆ..

జోరుమీదున్నావు తుమ్మెదా..

నీ జోరెవరికోసమే తుమ్మెదా!!